క్లుప్తంగా

పెరిగిన ఓటర్లు

వైరా: సాధారణ ఎన్నికలకు అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. వైరా నియోజకవర్గంలో గత నెల 30వ తేదీ వరకు 1,90,755 మంది ఓటర్లు ఉండగా.. పెరిగిన ఓటర్లు 1,93,069 మంది ఉన్నారు. వారిలో పురుషులు 94,057, స్త్రీలు 99,005, ఇతరులు 7 మంది ఉన్నారు. 2,314 మంది ఓటర్లు పెరిగాయి. నియోజకవర్గ వ్యాప్తంగా 252 పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు.

వాహనాల తనిఖీ


వాహనాలను తనిఖీ చేస్తున్న ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం సభ్యులు

చింతకాని: మండలంలోని మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఖమ్మం–బోనకల్ ప్రధాన రహదారిపై ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం శనివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టీం సభ్యులు టి.సునీల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా వాహనాల తనిఖీ చేపడుతున్నామని.. వాహనాలతో పాటు బెల్టు షాపులు, ఫంక్షన్‌హాళ్లు, కోల్డ్ స్టోరేజీలు, గోడౌన్లు, రైస్ మిల్లులను కూడా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతిఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించాలన్నారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది వెంకటేశ్వర్లు, కిషోర్, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం


సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

తల్లాడ: మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ పార్టీకి ద్రోహం చేసి బీఆర్‌ఎస్‌లో చేరారని.. తాము పార్టీ మారబోమని తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. శనివారం తల్లాడలో వారు సమావేశమై తామంతా కాంగ్రెస్‌లోనే ఉంటామని తెలి పారు. అదిష్టానం నిర్ణయం మేరకు మట్టా రాగమయి గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపతిరెడ్డి, శ్రీనివాసరావు, నాయకులు అప్పయ్య, కాంతారెడ్డి, హుస్సేన్, కిరణ్, వెంకటేశ్వర్‌రెడ్డి, కృష్ణయ్య, క్రిష్టారావు, పిచ్చయ్య పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడికి గురుస్పందన పురస్కార్


అవార్డు అందుకుంటున్న తాటిపల్లి సుధీర్

కొణిజర్ల: మండలంలోని పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్‌కు గురుస్పందన పురస్కార్ 2023 లభించింది. ఖమ్మంలోని ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్ కళాశాలలో ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల స్థాయిలో నిర్వహించిన స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీచర్స్ రిలేషన్ ఇన్ ఎడ్యుకేటింగ్ ఫర్ నేషనల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా స్పందన ఎద ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ ఎద శామ్యూల్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

దిగబడిన ఆర్టీసీ కార్గో సర్వీస్ బస్సు


పొలాల్లోకి దూసుకుపోయిన కార్గో బస్సు

కారేపల్లి: మండలంలోని సీతారాంపురం గ్రామంలో కార్గో సర్వీస్ బస్సు పొలాల్లో దిగబడిపోయిన ఘటన శనివారం చోటు చేసుకుంది. ఖమ్మం నుంచి కార్గో సర్వీస్ ఇల్లందు వైపు సరుకుల లోడ్‌తో వెళ్తుంది. ఈ క్రమంలో సీతారాంపురం గ్రామం శ్మశాన వాటిక సమీపంలో అదుపుతప్పి పొలాల్లోకి దూసుకుపోంది. డ్రైవర్ అప్రమత్తతో పెనుప్రమాదం తప్పినట్లయ్యింది. అనంతరం మరో వాహనంతో బస్సును బయటికి లాగారు.

సేవ చేసే భాగ్యం కల్పించండి

కొణిజర్ల: వైరా నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అన్నారు. శనివారం మండలంలోని చిన్నగోపతి, అనంతారం, పెద్ద గోపతి, పెద్దమునగాల, రెడ్డిగూడెం, సీతారామాపురం, కాచారం, కొండవనమాల, చిన్నమునగాల గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కవిత, నాయకులు చిన్నపుల్లయ్య, వెంకటరావు, చిరంజీవి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

టపాసుల మోతకు వేళాయే..

- నేడు దీపావళి పర్వదినం
- రద్దీగా బాణసంచా దుకాణాలు
- జాగ్రత్తలు పాటించాలని అధికారుల సూచనలు

దీపావళి పండుగలో ఆనందం ఎంత ఉంటుందో ప్రమాదం కూడా అంతే ఉంటుంది. బాణసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, వైద్యాధికారులు చెబుతున్నారు. అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చు.


సత్తుపల్లిలో టపాసుల దుకాణంలో కొనుగోళ్ల సందడి

సత్తుపల్లిటౌన్: టపాసులు కాల్చుతూ.. సిరులు కురిపించాలని లక్ష్మీదేవి పూజించటం.. బొమ్మల కొలువు నిర్వహిస్తూ ఇంటిళ్లపాది ఆనందోత్సాహాలతో జరుపుకునే దివ్వెల పండుగే దీపావళి. ప్రతి ఇంటా దీపావళి సంబురాలు మొదలయ్యాయి. ఆదివారం దీపావళి పర్వదినాన్ని ప్రతి ఇంటా జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. పిండివంటలతో నోటిని తీపి చేస్తూ.. టపాసులు కాల్చుతూ అందరు ఉత్సాహంగా ఈ వెలుగుల పండుగను జరుపుకోవటం సాంప్రదాయం. పిల్లల నుంచి పెద్దల వరకు అంతా ఎంతో ఇష్టంగా దీపావళికి చిచ్చుబుడ్లు, తారాజువ్వలు, భూ చక్రాల వెలుగులతో సంతోషంగా జరుపుకునే ఈ పండుగలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా జీవితమే చీకటి మయం అవుతుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- టపాసులు ఎట్టి పరిస్థితుల్లో ఇంటిలోపల పేల్చవద్దు. ఇంటికి కాస్తా దూరంగా బహిరంగ ప్రదేశాల్లో కాల్చేవిధంగా ఏర్పాటు చేసుకోండి.
- టపాసులు కాల్చిన వెంటనే అవి పేలకపోతే వెంటనే దానివద్దకు వెళ్లి పరీక్షించవద్దు. అవి అకస్మాత్తుగా పేలితే గాయపడే ప్రమాదం ఉంది.
- పిల్లలను టపాకాయలను ముట్టుకోనివ్వకుండా ఓ కంట వారిని కనిపెట్టి ఉండాలి.
- దీపావళిరోజు సాధారణ క్రాకర్స్ కాకుండా పర్యావరణ హితమైన గ్రీన్ క్రాకర్స్ వాడితే మంచిది. రోగులు, వృద్ధులు, పసిపిల్లలను బాణసంచా కాల్చే ప్రాంతానికి దూరంగా ఉంచాలి.
- ఇంటిముందు ఉన్న రోడ్డు, వీధుల్లో కాల్చేటప్పుడు వచ్చే పోయే వాహనాలును, పాదాచారులను గమనించాలి.
- తారాజువ్వలు కాల్చేటప్పుడు వాటిని సీసాలో పెట్టి నిటారుగా ఉండేలా చూసుకొని కాల్చాలి.
- కాకరపూవ్వొత్తులు కాల్చిన తర్వాత వాటి కడ్డీలు చల్లారే వరకు ఒకచోట పెట్టి తీసివేయాలని, ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న తారా జువ్వలు పూరిగుడిసెలు, ఇళ్లు, గడ్డివాములపైకి దూసుకెళ్లి అగ్నిప్రమాదాలు సంభవిస్తాయి.
- బాంబులు కాల్చేటప్పుడు ఇంటిముందు బకెట్లో నీటిని సిద్ధంగా పెట్టుకోవాలి.
- కాటన్ దుస్తులనే ధరించటం ఉత్తమం. మహిళలు చీరలు ధరించినప్పుడు పైటకొంగును నడుముకు భిగించాలి. చూడీదారులు వేసుకునేవారు వదులుగా ఉన్నవి కాకుండా బిగుతుగా ఉండేవి వేసుకోవాలి.

అగ్ని ప్రమాదాలు సంభవిస్తే..

టపాసులు కాల్చినప్పుడు ప్రమాదవశాత్తు దుస్తులకు అంటుకుంటే వెంటనే నేలపై అటూ.. ఇటూ దొర్లాలి. నీరు, ఇసుక, ప్రాథమిక చికిత్స ఔషధాలు అందుబాటులో ఉంచుకోవటం మంచిది. ఏదైనా ప్రమాదం జరిగితే ఒకటి రెండుసార్లు మంచినీటితో కళ్లను శుభ్రం చేసుకొని వెంటనే వైద్యులను సంప్రదించాలి. టపాసులు కాల్చటం వల్ల అగ్నిప్రమాదాలు సంభవిస్తే వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలి.

కళ్లకు రక్షణ అవసరం..



టపాసులు కాల్చేటప్పుడు కళ్లకు రక్షణ పరికరాలు ధరించటం మంచిది. చేతులతో పట్టుకొని టపాసులను పేల్చటం ప్రమాదకరం. భారీ బాణాసంచా కల్చటం వల్ల వినికిడి, పొగతో శ్వాసకోశ సమస్యలు వస్తాయి. ప్రమాదానికి గురైతే బాధితులను వెంటనే ఆస్పత్రికి తరలించి తక్షణం వైద్య చికిత్స అందించాలి.

– డాక్టర్ కట్టా శివాజీ, నేత్ర వైద్యుడు, సత్తుపల్లి

అప్రమత్తంగా ఉండాలి..



టపాసులు కాల్చేటప్పుడు ఏమాత్రం అశ్రద్ధ వహించొద్దు. దీపావళి టపాసులు కాల్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ప్రమాదాల బారినపడకుండా ఆనందంగా పండుగను జరుపుకోవాలి. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ ఉండాలి. అన్ని జాగ్రత్తలు తీసుకొని టపాసులు కాల్చాలి.

– బి.రామానుజం, ఏసీపీ, సత్తుపల్లి

మధిర ప్రజల సంక్షేమమే ధ్యేయం


మాట్లాడుతున్న లింగాల కమల్‌రాజ్

మధిర: మధిర నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా.. వారికి సేవకుడిగా పనిచేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మాటూరు, మాటూరు పేట, నాగవరప్పాడు, సిద్ధినేనిగూడెం, నిధానపురం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇదివరకు ఎమ్మెల్యేగా గెలిచిన భట్టి మధిర ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఎన్నికల్లో ప్రజలే తనకు గుణపాఠం చెప్పాలన్నారు. ఇప్పటికే పల్లె ప్రగతి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీ కావాలని, కావున ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, పార్టీ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, కూనా నరేందర్ రెడ్డి, తోకా రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కమల్‌రాజ్‌కు అవకాశమివ్వండి


ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

ఎర్రుపాలెం: వచ్చే ఎన్నికల్లో కమల్‌రాజ్‌కి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల కమిటీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవితలు తెలిపారు. శనివారం మండలంలోని రేమిడిచర్ల, ఎర్రుపాలెం, మీనవోలు, రామన్నపాలెం తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మొగిలి అప్పారావు, కొత్తపల్లి విద్యాసాగర్, చెన్నంరాజు పురుషోత్తంరాజు, ఎంపీటీసీలు కుడుముల మల్లిఖార్జున్‌రెడ్డి, షేక్ మస్తాన్ వలీ, సగ్గుర్తి కిశోర్, అప్పమ్మ, నాయకులు కొండెపాటి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి, రామిశెట్టి స్టాలిన్, తోట శ్రీనివాసరావు, గుర్రాల పుల్లారెడ్డి, షేక్ బాబుసా, షేక్ హుస్సేన్, దేవరకొండ చిరంజీవి, చిన్నం రాము, దేవరకొండ రవి, వీరంశెట్టి శ్రీను, బుడిగెల్లి ప్రకాష్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సండ్రను గెలిపించండి

కల్లూరురూరల్: మండలంలోని చంద్రుపట్లలో శనివారం బీఆర్‌ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదే విధంగా చెన్నూరులో మండల అధ్యక్షుడు పాలెపు రామారావు ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరావు, సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, నాయకులు రామారావు, రమణయ్య, రవికుమార్, రవి, పుల్లయ్య, శ్రీనివాసరావు, సూరయ్, వెంకటకృష్ణ, సురేష్, అంజారావు, సుధాకర్, సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ, ఉపసర్పంచ్ రాదమ్మ, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సండ్ర సతీమణి ప్రచారం..

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి మహాలక్ష్మి శనివారం పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టుపెట్టి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, కౌన్సిలర్లు ఎస్‌కే చాంద్‌పాషా, భవాని, తడికమళ్ల ప్రకాశరావు, అంకమరాజు పాల్గొన్నారు.


తల్లాడ: బీఆర్‌ఎస్ కరపత్రాలు అందజేస్తున్న సండ్ర కుమారులు బార్గవ్, తేజ

పినపాకలో సండ్ర తనయుల ప్రచారం..

తల్లాడ: మండలంలోని పినపాక, వెంకటాపురం గ్రామాల్లో సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపును కాంక్షిస్తూ ఎమ్మెల్యే కుమారులు సండ్ర భార్గవ్, తేజ శనివారం ప్రచారం నిర్వహించారు. ముందుగా వారు సత్యనారాయణ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు గడప గడపకు తిరగుతూ.. కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. అంబేడ్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేశారు. మహిళలు హారతి పట్టి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దూపాటి నరేష్‌రాజు, శీలం శ్రీనివాసరెడ్డి, కాంపాటి శశికుమార్, పమ్మి క్రిష్టారావు, జమలయ్య, నరసింహారావు, వజ్రాల క్రిష్టారెడ్డి, నరసింహం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సండ్ర నివాళి

తల్లాడ: తల్లాడ మాజీ సర్పంచ్ నేరెళ్ల విశ్వనాథం భౌతిక కాయాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శనివారం సందర్శించారు. భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అవయవ దానం..

విశ్వనాథం మరణానంతరం అవయవ దానం చేస్తానని గతంలో వాంగ్మూలం రాసిచ్చారు. దీంతో ఆయన కుమారుడు నేరెళ్ల వెంకటేశ్వరరావు విశ్వనాథం పార్థీవదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించారు.

గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తా


ప్రచారం నిర్వహిస్తున్న రాందాస్ నాయక్

వైరా: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శనివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 3, 4, 5, 6, 7, 20 వార్డులలో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, దాసరి దానియేలు, శీలం వెంకటనర్సిరెడ్డి, దార్న రాజశేఖర్, మిట్టపల్లి నాగి, కట్ల రంగారావు, మచ్చా బుజ్జి, పాదిల హరినాధ్, నాగరాజు, సీతారాములుమ కౌన్సిలర్ లక్ష్మీబాయి, బీడీకే రత్నం తదితరులు పాల్గొన్నారు.

రాందాస్ గెలుపుకు కృషి చేయాలి..

కొణిజర్ల: వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ గెలుపుకు కాంగ్రెస్, టీడీపీ నాయకులు సమష్టిగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పెద్దగోపతిలో టీడీపీ మండల కమిటీ సమావేశం శనివారం మండల అధ్యక్షుడు తాతా సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామారావు, నారాయణరావు, రోశయ్య, శ్రీను, టీడీపీ నాయకులు వెంకటేశ్వరరావు, శ్రీను, సత్యనారాయణ, మల్లయ్య, పెద్దగోపతి సర్పంచ్ దానియేలు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో విద్యార్థి ప్రతిభ

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన కొమ్ము ప్రణీత తమిళనాడులోని కోయంబత్తూర్ నెహ్రూస్టేడియంలో జరిగిన 38వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ చూపింది. 600 మీటర్ల పరుగుపందెంలో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించి తమిళనాడు రాష్ట్రంలో తెలంగాణ కీర్తిని చాటింది. హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ సారంగపాణి వద్ద ఈమె శిక్షణ తీసుకుంటుంది. గత నెలలో జరిగిన సౌత్‌జోన్ నేషనల్ ఛాంపియన్‌షిప్ 600 మీటర్ల పరుగుపందెలో బంగారు పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

కేసు నమోదు

కారేపల్లి: ఎలాంటి అనుమతులు లేకుండా.. బాణ సంచా విక్రయిస్తున్న వ్యక్తిపై కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేసిన ఘటన శనివారం కారేపల్లిలో చోటు చేసుకుంది. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పేరుపల్లి గ్రామానికి చెందిన పప్పుల ప్రవీణ్ ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తుండగా పట్టుపడ్డాడు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి, రూ.24వేలు విలువ చేసే బాణసంచా సామగ్రిని స్వాదీనపర్చుకున్నట్లు ఎస్సై తెలిపారు.

డబ్బుకు ఓటు అమ్ముకోవద్దు


వైరాలో ప్రదర్శన ఇస్తున్న కళాజాతా సభ్యులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు, లాలాపురం, శాంతినగర్, బీసీ కాలనీ, సోమవరం, దిద్దుపూడి తదితర గ్రామాల్లో శనివారం తెలంగాణ సాంస్కృతిక సారథి నలగాటి సుధాకర్‌రావు నేతృత్వంలో ఓటు హక్కు వినియోగంపై కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎవరూ డబ్బుకు ఓటు అమ్ముకోవద్దన్నారు. జానపద గాయకులు కె.జాన్, కోటి, మాచర్ల కృష్ణ తమ గీతాలతో ప్రజలను ఆలోచింపచేశారు. మిమిక్రీ సుధాకర్, సీవిజిల్ యాప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి..

ముదిగొండ: ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీఓ అశోక్ సూచించారు. మండలంలోని గంధసిరిలో శనివారం ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భావిభారత విద్యార్థులు ఓటు హక్కు వినియోగంపై తల్లిదండ్రులు, నిరక్షరాస్యులను చైతన్య పరచాలన్నారు. ఏదైన అవినీతి జరిగితే సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి కె.నరేష్, ఆశాలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

భట్టితోనే మధిర సమగ్రాభివృద్ధి


మధిర: బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థిస్తున్న మల్లు నందిని విక్రమార్క


ఎర్రుపాలెం: సఖినవీడులో మాట్లాడుతున్న మల్లు సూర్య విక్రమాదిత్య

మధిర/ఎర్రుపాలెం: మధిర నియోజకవర్గ అభివృద్ధి భట్టి విక్రమార్కతోనే సాధ్యమని భట్టి తనయుడు, యువనేత మల్లు సూర్య విక్రమాదిత్య, మల్లు నందినిలు తెలిపారు. శనివారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని సాయినగర్ కాలనీ, ఎర్రుపాలెంలోని సఖినవీడు, తక్కెళ్ళపాడు, మీనవోలు, పెగళ్ళపాడు గ్రామాల్లో విక్రమాదిత్య, మధిర పట్టణంలోని 18వ వార్డు లడక బజారులో మల్లు నందిని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే భట్టిని గెలిపించుకొని అభివృద్ధిలో మధిర నియోజకవర్గ రూపురేఖలు మార్చుకుందామన్నారు. ప్రజలు తల ఎత్తుకునే విధంగా పనిచేసే నాయకుడు భట్టి అని, రాబోయే ప్రభుత్వంలో మధిర నియోజకవర్గం దశ దిశ నిర్దేశిస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకే భట్టి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మొండితోక నాగరాణి, కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు, తూమాటి నవీన్ రెడ్డి, దారా బాలరాజు, గుండెమెడ బాలాజీ, మునుగోటి వెంకటేశ్వరరావు, కోనా ధనికుమార్, రంగా శ్రీనివాసరావు, టీవీ రెడ్డి యన్నం కోటేశ్వరరావు, పారుపల్లి విజయ్ కుమార్, సిద్ధంశెట్టి సందీప్, అద్దంకి రవికుమార్‌లు పాల్గొనగా.. ఎర్రుపాలెంలో మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, నాయకులు కడియం శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటనారాయణ, బండారు నర్సింహారావు, మల్లెల లక్ష్మణరావు, గంటా తిరుపతమ్మ, అనుమోలు వెంకట కృష్ణారావు, సగ్గుర్తి వెంకటనారాయణ, గుడేటి బాబురావు, ఎస్‌కె జానీభాషా, దేవరకొండ శ్రీను, వేజెండ్ల సాయికుమార్, యన్నం పిచ్చిరెడ్డి, పిల్లి బోస్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే అమలు చేస్తాం

తల్లాడ: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అన్నారు. తల్లాడలో శనివారం కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయాన్ని దయానంద్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపిశెట్టి వెంకటేశ్వరరావు గృహంలో జరగిన కార్యకర్తల సమావేశంలో దయానంద్ మాట్లాడుతూ.. తెలంగాణా ఇచ్చిన సోనియమ్మకు తెలంగాణాలో కాంగ్రెస్‌ను గెలిపించి గిఫ్టుగా ఇవ్వాలని కోరారు. ఇక బీఆర్‌ఎస్‌కు నూకలు చెల్లాయన్నారు. ఈ సందర్భంగా మల్లవరం గ్రామంలో మాజీ వార్డు సభ్యుడు సిలివేరు నరసింహారావు ఆధ్వర్యంలో నాలుగు కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి. కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు బేగం, కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, నున్నా రామక్రిష్ణ, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, కాపా సుధాకర్, తుమ్మలపల్లి రమేష్, యరమల వెంకటేశ్వరరెడ్డి, కేవీ, గోవింద్ శ్రీనివాసరావు, జోసఫ్, మారెళ్ల మల్లిఖార్జున్‌రావు, తూము వెంకటనారాయణ, కేశవరెడ్డి, యర్రి నరసింహారావు, పగడాల లచ్చిరెడ్డి, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, శీలం రాఘవరెడ్డి, పోట్రు శ్రీనువాసరావు, షేక్ యాకూబ్ పాషా పాల్గొన్నారు.

ముువ్వాను కలిసిన డాక్టర్ మట్టా దయానంద్..


మువ్వా విజయబాబును కలిసిన డాక్టర్ మట్టా దయానంద్

సత్తుపల్లి: డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబును జిల్లా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తుపల్లి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈయన వెంట సీనియర్ నాయకుడు ఇమ్మినేని ప్రసాద్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు


మధిరరూరల్: పార్టీలో చేరిన వారితో పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మధిరరూరల్: మండలంలోని మాటూరుపేట గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల నాయకులు తల్లపురెడ్డి నాగిరెడ్డి, గుర్రాల చెన్నకేశవరెడ్డి తదితరులు జిల్లా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ కోట రాంబాబు ఆధ్వర్యంలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పొంగులేటి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భట్టి గెలుపుకు కృషి చేయాలని కోరారు.

రామకృష్ణాపురంలో 50 కుటుంబాలు..

కల్లూరు రూరల్: మండలంలోని రామకృష్ణాపురంలో శనివారం వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, ప్రభాకర్‌రావు, రంగారెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కూర్నవల్లి గ్రామంలో..

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి గ్రామంలో శనివారం రాత్రి ఎంపీటీసీ అన్నెం కళావతి, మాజీ ఎంపీటీసీ అన్నెం కోటిరెడ్డి దంపతులు శనివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు ఆయన అనుచరులు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేకు సేవ చేస్తే తనను అణగదొక్కాడనీ ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకురాలు భేగం, జిల్లా కాంగ్రెస్ నాయకులు నున్నా రామక్రిష్ణ, జక్కంపూడి కృష్ణమూర్తి, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, యరమల వెంకటేశ్వరరెడ్డి, ఎర్రి నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, పగడాల లచ్చిరెడ్డి, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, తూము వెంకటనారాయణ పాల్గొన్నారు.

రాయుడుపాలెం గ్రామంలో..

వేంసూరు: మండలంలోని రాయుడుపాలెం గ్రామానికి చెందిన సర్పంచ్ మేడా వెంకటేశ్వరరావుతో పాటు గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కంభంపాటి అంజయ్య, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు ఈడా లక్ష్మయ్య, మేకల ఇందిర రమేష్, వార్డు సభ్యులు ఈడా కృష్ణ, మేకల రాంబాబు, బీఆర్‌ఎస్ నాయకులు కలపాల శేఖర్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావులతో పాటు పలువురు శనివారం కాంగ్రెస్ నాయకుడు మట్టా దయనంద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి దయనంద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వేంసూరు మండలంలో..

వేంసూరు: ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమక్షంలో వేంసూరు మండలానికి చెందిన పలువురు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వేంసూరు సర్పంచ్ ఎండీ హైజుద్దీన్, అమ్మపాలెం సర్పంచ్ మేడా రమేష్‌తో పాటు ఎర్ర గుంటపాడు సర్పంచ్ భర్త ప్రతాప్ రెడ్డి, కిన్నెర వెంకటేశ్వరరావు, కుక్కపల్లి నరసింహారావు, కుక్కపల్లి రామకృష్ణ, కాసరి చంద్రశేఖర్‌రెడ్డితో పాటు 50 మంది నాయకులు పార్టీలో చేరారు.